క్లుప్తంగా

పోరాట స్ఫూర్తి అల్లూరి



జల్లూరులో అల్లూరికి నివాళి అర్పిస్తున్న నాయకులు

కోటవురట్ల: విప్లవ వీరుడు, స్వాతంత్య్ర సమర యోధుడు అల్లూరి సీతారామరాజును స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని జైభారత్ నాయకులు గుడాల వెంకటరమణ, మైలపల్లి త్రిమూర్తులు అన్నారు. జల్లూరులో అల్లూరి సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి నేటి తరం యువత అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గోపీనాథ్, సభ్యులు అచ్చిరాజు, పారుపల్లి వెంకట బాల, పి.నాగేష్, శ్రావణి పాల్గొన్నారు.

తామరంలో..



తామరంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న హరిబాబు, తదితరులు

మాకవరపాలెం: అల్లూరి వర్ధంతిని మండలంలోని తామరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి తూర్పుకాపు సంఘ మండల అధ్యక్షుడు గొంతిన హరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ద్వారపురెడ్డి అయ్యన్న, ఉప సర్పంచ్ ప్రసాద్, స్థానికులు పాల్గొన్నారు.

బీబీ పాలెంలో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం



భీమబోయినపాలెంలో ప్రచారం చేస్తున్న కళావతి, నాయకులు

మాకవరపాలెం : భీమబోయినపాలెంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ సతీమణి కళావతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నేతలు కూండ్రపు బుచ్చిబాబు, మొల్లి వెంకటరమణ, సన్నిబాబుతో కలసి మంగళవారం రాత్రి ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి పార్టీ గుర్తులతో కూడిన పత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి ఉమా శంకర్‌గణేష్‌తో పాటు అనకాపల్లి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, సచివాలయ కన్వీనర్ రమణ, పెట్ల భద్రాచలం పాల్గొన్నారు. అలాగే తూటిపాల, మాకవరపాలెం, జీకోడూరు, జి.వెంకటాపురం, తామరం గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు ప్రచారం చేశారు.

పేదలపై కక్ష కట్టిన చంద్రబాబు

- సంక్షేమ పథకాలు అందకుండా కుట్ర
- ఈ ఎన్నికల్లో టీడీపీకి గట్టి బుద్ధి చెప్పాలి
- కంబాల జోగులు



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు, చిత్రంలో ఎంఎస్ఎంఈ చైర్మన్ సూర్యనారాయణరాజు

కోటవురట్ల : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మంచి చేస్తుంటే చూస్తూ ఓర్వలేని చంద్రబాబు పేదలపై కక్ష కట్టి సంక్షేమ పథకాలు అందకుండా అడ్డుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు ధ్వజమెత్తారు. కోటవురట్లలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ ఐదేళ్లలో సీఎం జగన్ సంక్షేమాన్ని నిరాటంకంగా అందించారని, ఇపుడు ఎన్నికల నెపంతో చంద్రబాబు పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. అమల్లో ఉన్న సంక్షేమ పథకాల నిధులను ప్రజలకు డీబీటీ విడుదలకు అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. చంద్రబాబు ఫిర్యాదులతో సంక్షేమ పథకాల నిధులు డీబీటీ విడుదలను ఈసీ నిరాకరిస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఎన్నికలా కమిషనా లేక ఎన్డీయే కమిషనా అన్న అనుమానం కలుగుతోందన్నారు. వృద్ధాప్యంలో కదల్లేని పరిస్థితుల్లో ఉన్న వారికి వలంటీర్ల ద్వారా ప్రతి నెలా పింఛను వారి ఇంటికే అందిస్తుంటే, కేవలం చంద్రబాబు, అతని ముఠా చేసిన ఫిర్యాదులను అడ్డుపెట్టుకుని ఈసీ కఠిన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం రూపొందించిన ఎన్నికల నియమావళిలో ఐదో సెక్షన్ పాయింట్ 2లో అమల్లో ఉన్న సంక్షేమ పథకాలను యథాతథంగా అమలు చేయొచ్చన్న నిబంధన స్పష్టంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అత్యంత పకడ్బందీగా విద్యాదీవెన పథకంగా అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో దాదాపు 9.45 లక్షల మంది విద్యార్థులకు విద్యా దీవెన పథకం ద్వారా రూ.708.7 కోట్లు ప్రభుత్వం చెల్లించేందుకు సిద్ధం కాగా చంద్రబాబు ఫిర్యాదుతో ఈసీ చెల్లింపులను అడ్డుకుందన్నారు. దాదాపు 4.20 లక్షల మంది రైతులకు ఇవ్వాల్సిన రూ.1,294 కోట్లను చంద్రబాబు అడ్డుకున్నారని తెలిపారు. చేయూత పథకం ద్వారా మహిళా సాధికారత కల్పించగా చివరి దశలో 26.99 లక్షల మందికి అందాల్సిన రూ.5,065 కోట్లను చంద్రబాబు అడ్డుకున్నారని తెలిపారు. ఈబీసీ నేస్తం పథకం ద్వారా 4.20 లక్షల మందికి అందాల్సిన రూ.629 కోట్లు, డ్వాక్రా మహిళలకు అండగా ఉన్న వైఎస్సార్ ఆసరా పథకంలో చివరి దశలో ఇవ్వాల్సిన రూ.1839 కోట్లను చంద్రబాబు కుట్రపూరితంగా పేదలకు అందకుండా ఈసీని అడ్డుపెట్టుకుని అందకుండా చేశారని ఆరోపించారు. చంద్రబాబు, అతని ముఠా చేస్తున్న దుష్ప్రచారాన్ని గ్రహించి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకునేందుకు కీలకమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేయాలని కోరారు.

ఎమ్మెల్యే గణేష్ ప్రచారానికి నీరాజనం



ఎమ్మెల్యే గణేష్‌కు హారతులు పడుతున్న మహిళలు



వార్డు ప్రజలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం : టీడీపీ కంచుకోటైన మున్సిపాలిటీ 26వ వార్డు వెలమ వీధిలో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. మాజీ డీసీసీబీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు చింతకాయల సన్యాసిపాత్రుడు, అనితతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో పార్టీ రంగులతో కూడిన బెలూన్లు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి మోసగించిన చంద్రబాబును ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దన్నారు. ప్రచారంలో చింతకాయల వరుణ్, మున్సిపల్ వైస్‌చైర్మన్లు రామకృష్ణ, అప్పలనాయుడు, మాజీ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి, మాజీ వైస్‌చైర్మన్ నర్సింహమూర్తి, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, రావణాపల్లి రిజర్వాయర్ మాజీ చైర్మన్ లాలం అప్పారావు పాల్గొన్నారు.

సినీ నటుడు సాయిరాంశంకర్ ప్రచారం

గొలుగొండ : రాష్ట్రంలో పేద ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించడానికి సీఎం జగనన్నే కారణం అని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోదరుడు సినీ నటుడు సాయిరామ్ శంకర్ తెలిపారు. చోద్యం గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గొలుగొండ ప్రజలకు ఎంతో ఉపయోగం అయిన ఆరిల్లోవ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గణేష్ అన్న ఎంతో కష్టపడడం వల్లనే ఈ రోజు పనులు పూర్తి జరిగాయని తెలిపారు. 2019లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన సీఎంకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గణేష్‌ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు సత్యన్నారాయణ, వైస్ ఎంపీపీ బాబ్జి, రాష్ట్ర శెట్టి బలిజ సంఘం డైరెక్టర్ బొండలరాజు, నాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

రెండో రోజు ఓటేసిన 1047 మంది ఉద్యోగులు



ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఉద్యోగులు



అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం

నర్సీపట్నం : ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవల్లో పనిచేసే ఉద్యోగులకు కేంద్ర ఎన్నికల సంఘం కలిపించిన పోస్టల్ బ్యాలెట్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతుంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటరలో రెండో రోజు 1047 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం తెలిపారు.

ఇంటి నుంచే ఓటు వేసిన వృద్ధులు

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తొలిసారి ఇంటి నుంచే 85 ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతూ ఇంటికే పరిమితమైన రోగులు ఓటు వేశారు. నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని రిటర్నింగ్ అధికారి హెచ్.వి.జయరాం తెలిపారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాలని చూస్తున్న చంద్రబాబు

పాయకరావుపేట : ఈ నెల 13న జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకే ఓటు వేసి మళ్లీ జగన్‌మోహన్ రెడ్డినే ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పేరికే వరప్రసాదరావు అన్నారు. ఆయన పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలను సమానంగా చూస్తున్నారన్నారు. చంద్రబాబు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించడానికి చూస్తున్నారన్నారు. సీఎం జగన్ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం, పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తే చంద్రబాబు కోర్టులకు వెళ్లి ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడుని, పాయకరావుపేట ఎమ్మెల్యేగా కంబాల జోగులను గెలిపించాలన్నారు. మాజీ ఎంపీటీసీ తిరుమల్లేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు పిరాధి రాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వరప్రసాదరావు

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

గొలుగొండ: చీడిగుమ్మల గ్రామంలో వైఎస్సార్‌సీపీ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. గ్రామంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, సర్పంచ్ చిన్నబ్బాయి, సీనియర్ నాయకుడు కసిరెడ్డి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నర్సీపట్నం ఎమ్మెల్యేగా గణేష్‌ను, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వల్లనే పేద ప్రజలు అంతా ఎంతో అభివృద్ధి చెందారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



చీడిగుమ్మలలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ గిరిబాబు

సీఎం జగన్ పాలనలోనే పేదలకు మేలు



రాట్నాలపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు



కె.వెంకటాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు ప్రచారంలో జనసంద్రం



సారిపల్లిపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న కంబాలజోగులు



కర్రివానిపాలెంలో బొలిశెట్టి గోవిందరావు ప్రచారం



గుడివాడలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ శారదాకుమారి

కోటవురట్ల : పేదల పక్షపాతి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకుంటేనే సంక్షేమ పథకాలు మరింత గొప్పగా అందుతాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. కోటవురట్ల, రాట్నాలపాలెం, కె.వెంకటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రతి చోటా ఆయనకు విశేష స్పందన లభించింది. వృద్ధులు రెండు నెలలుగా తామ పడుతున్న కష్టాలను కన్నీటితో వివరించారు. వారందరికీ భరోసా ఇస్తూ నెల రోజులు మాత్రమే ఆగండని మళ్లీ మీ బిడ్డ జగనే సీఎం అవుతారని కంబాల జోగులు హామీ ఇచ్చారు. రాట్నాలపాలెంలో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీ చేశారు. ప్రచారంలో జనప్రభంజనం కనిపించింది. కె.వెంకటాపురంలో ఊరంతా కదిలివచ్చి ఆయన ప్రచారంలో పాల్గొంది. అనంతరం బహిరంగసభలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు కుట్రలకు ఇక కాలం చెల్లనుందన్నారు. నెలరోజుల్లో మీ అందరి ఆశీస్సులతో మళ్లీ జగనే సీఎం అవుతారన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును గెలిపించాలని కోరారు. పొరపాటున కూడా చంద్రబాబు, అతని ముఠా మాటలు నమ్మి ఓటు హక్కును దుర్వినియోగం చేసుకోవద్దన్నారు. అందరికీ మంచి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేసేందుకు ఫ్యాను గుర్తుపై రెండు బటన్లు నొక్కాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ రామచంద్రరాజు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కుమారరాజా, సర్పంచులు అనిల్‌కుమార్, పైల శ్రీదేవి మంగా ఇందిర భవానీ, పైల శివరాం, ఎంపీటీసీలు కాళ్ల రత్నం, పెట్ల రాంబాబు, వంగలపూడి రాంబాబు, ఉప సర్పంచ్ గవ్వా రాధాకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఆర్ఎస్.నారాయణమూర్తిరాజు, సత్యనారాయణరాజు, విజయ్, శింగంపల్లి కిషోర్, శెట్టి రమణ, రమణమూర్తి, రామునాయుడు, ఉప్పు శేఖర్, గవ్వా చిట్టిబాబు, నాగసత్తి, అల్లు కిషోర్, గొల్లు చిట్టిబాబు, పైల నాని, గొల్లు శ్రీనివాసరావు, చామంతుల శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబర్ షేక్ ఖుదాబాషా పాల్గొన్నారు.

దుష్ట పార్టీలకు బుద్ధి చెప్పండి

నక్కపల్లి : వలంటీర్లు అవ్వాతాతలకు ఇంటికి తీసుకెళ్లి పింఛను ఇవ్వకుండా రెండు నెలల నుంచి అడ్డుకుని ఇబ్బంది పెడుతున్న చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు తాజాగా మరో కుట్రకు ప్రయత్నాలు ప్రారంభించారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు ఆరోపించారు. మంగళవారం ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా నక్కపల్లి మండలంలో సారిపల్లిపాలెం, దిబ్బగంగులపాలెం, కోనవానిపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. మరో ఐదేళ్లు ఈ పథకాలన్నీ కొనసాగిస్తానని జగనన్న ప్రకటించారన్నారు. పథకాలను రాజకీయం చేసి అడ్డుకుంటున్న టీడీపీకి ఓటేయాలో వద్దో మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఈ ఐదేళ్లు మీకు మంచి చేశాం కాబట్టే వచ్చే ఎన్నికల్లో కూడా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని కోరుతున్నామన్నారు. ఈ ప్రచారంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, ఎంపీటీసీ మనబాల దేవుళ్లు, స్టూడెంట్ విభాగం జిల్లా అధ్యక్షుడు కొప్పిశెట్టి హరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు పాల్గొన్నారు.

ఏ నోట విన్నా జగనన్న మాటే..

ఎస్.రాయవరం : ఎవరు నోట విన్నా జగనన్న మాటేనని మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల మహిళా నాయకులు బొలిశెట్టి శారదాకుమారి అన్నారు. కొరుప్రోలు దార్లపూడి, గుడివాడ గ్రామాల్లో మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు కర్రివానిపాలెం, లింగరాజుపాలెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పాయకరావుపేట ఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులుకు మద్దతుగా ప్రచారం నిర్వహించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఉప్పరాపల్లిలో సర్పంచ్ శానాపతి శ్రీరాములు కంబాల జోగులుకు మద్దతుగా ఇంటింటా చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, సర్పంచ్ హేమలత, మాజీ సర్పంచ్ తిరుమల్లేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు వరహాలరావు, బుచ్చిబాబు, గొంతిన సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి



పాయకరావుపేటలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సూరిబాబు

పాయకరావుపేట : ఈనెల 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, వైఎస్సార్‌సీపీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులు మండలంలో ముమ్మరంగా ప్రచారం సాగించారు. పట్టణంలో మంగళవారం దుర్గానగర్, శాంతికాలనీలో జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. మండలంలో గల గుంటపల్లి గ్రామంలో ఎంపీటీసీ పల్లేల రామలక్ష్మి లక్ష్మణ్, ఎస్.నర్సాపురం, పాల్తేరు గ్రామాల్లో ఆయా గ్రామాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13 న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కంబాల జోగులును, ఎంపీగా ముత్యాలనాయుడును గెలిపించాలన్నారు.

గంధం అమావాస్య జాతరకు ఏర్పాట్లు



కొరుప్రోలులో అమ్మవారి ఆలయానికి అలంకరించిన విద్యుత్ సెట్టింగ్

ఎస్.రాయవరం : కొరుప్రోలు, ఎస్.రాయవరం గ్రామాల్లో గంధం అమావాస్య జాతరకు భారీ ఏర్పాట్లు చేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద భారీ విద్యుత్ సెట్టింగ్‌లు ఏర్పాటు చేసి అందంగా ముస్తాబు చేశారు. ఎన్నికల కోడ్ ఉండడం వల్ల సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వలేదు. బుధవారం ఉదయం అమ్మవారిని దర్శించుకునేందుకు ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.